క్లుప్తంగా

తప్పులు దొర్లకుండా చూడాలి



సర్వే ప్రక్రియను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన కుటుంబ డిజిటల్‌కార్డు సర్వేలో అధికారులు తప్పుల దొర్లకుండా చూడాలని ఎమ్మెల్యే మాలోత్ రాగమయి అన్నారు. శనివారం సత్తుపల్లి మున్సిపాలిటీలోని 22వ వార్డులో నిర్వహించిన డిజిటల్ సర్వేలో ఆమె పాల్గొని పరిశీలించి సిబ్బంది సూచనలు చేశారు. ఆమె వెంట మున్సిపల్ కమిషనర్ ఎం.రవిబాబు, ఎంపీడీఓ చిన్ననాగేశ్వరరావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలి

చింతకాని: వీఆర్‌ఏలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం ఆర్డీఓ కార్యాలయంలో ఏఓ రెహమాన్‌కు వీఆర్‌ఏలు వినతిపత్రం అందించి మాట్లాడారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం వీఆర్‌ఏలను సర్దుబాటు చేయుటకు ఇచ్చిన జీఓ నంబర్ 81,85,98 వలన ప్రమోషన్ పొందిన 55 నుంచి 61 సంవత్సరాల వయస్సు గల వృద్ధ వీఆర్‌ఏల కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలిపారు. వృద్ధ వీఆర్‌ఏల స్థానంలో వారి వారసులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో వీఆర్‌ఏ సంఘం సభ్యులు ఖాసీంబీ, నాగేశ్వరరావు, లాల్‌సాహెబ్, రాములమ్మ, మైబూబీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల సంస్మరణ దినోత్సవం



అమరులకు నివాళులర్పిస్తున్న యూనియన్ నాయకులు

మధిర: గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో 2019 అక్టోబర్ 5 నుంచి ప్రారంభమైన ఆర్టీసీ సమ్మెలో పలువురు కార్మికులు మృతి చెందారు. వారి త్యాగాలకు గుర్తుగా శనివారం ఆర్టీసీ కార్మికుల సంస్మరణ దినోత్సవాన్ని మధిర ఆర్టీసీ డిపో వద్ద ఈయూ, ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈయూ, ఎస్‌డబ్ల్యూఎస్ రాష్ట్ర కార్యదర్శులు కె.అరుణకుమారి, రెడ్డి, ఎంప్లాయిస్ యూని యన్ డిపో కార్యదర్శి నాగుల్‌మీరా, నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, విష్ణువర్ధన్‌రావు, జేవీకే రావు, ఆర్.ఎస్.రావు, ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు కేవీ రెడ్డి, రావు, నాగరాజు, ఇస్మాయిల్, కిషోర్‌కుమార్, శ్రీను పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ అందజేత



యువకులకు కిట్ అందజేస్తున్న గౌసుద్దీన్

కారేపల్లి: కారేపల్లిలోని యువకులకు బీఆర్‌ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ శనివారం రూ.10 వేల విలువైన క్రికెట్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువతను క్రీడారంగంలో ప్రోత్సహించడానికి పాలకులు ప్రణాళిక యుతంగా ముందుకు సాగాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని, వారికి గుర్తింపు లేకపోవడంతో జాతీయ, అంతర్జాతీయ స్థాయికి వెళ్లలేక పోతున్నారని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఖలీలుల్లా ఖాన్, చెవుల అనీల్, ఆదేర్ల హరికృష్ణ, సద్దాం హుస్సేన్, ఆజాద్, సాంబ, కాసగాని ప్రసాద్, జూపల్లి రాము, అబ్దుల్ వాహెద్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి



సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న రామలింగేశ్వరరావు

తల్లాడ: బీజేపీ సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఖమ్మం పార్లమెంట్ బీజేపీ నాయకులు తాండ్ర వినోద్ రావు అన్నారు. శనివారం తల్లాడలో మండల అధ్యక్షులు ఆపతి వెంకటరామారావు అధ్యక్షతన నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రపంచంలోనే అత్యంత సభ్యత్వం ఉన్న పార్టీ బీజేపీ అన్నారు. పార్లమెంట్ పరిధిలో విస్తృత స్థాయిలో సభ్యత్వం చేర్పించినట్లుగా తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామలింగేశ్వర్‌రావు, కృష్ణారావు, కృష్ణ, మదు, రమేష్, కిరణ్, సుధాకర్, నరేష్, నాగాచారి పాల్గొన్నారు.

అంతుచిక్కని చెక్ 'ధాం'

ప్రారంభానికి నోచుకోని చెక్‌డ్యామ్ పనులు

- బీఆర్‌ఎస్ హయాంలో రూ. 45.24కోట్ల నిధులు మంజూరు
- ఏడాది దాటినా పట్టించుకోని అధికారులు
- 4,790 ఎకరాల ఆయకట్టుకు అందని సాగునీరు
- ఆందోళనలో అన్నదాతలు



యజ్ఞనారాయణపురం వద్ద చెక్‌డ్యామ్ నిర్మాణానికి ఎంపిక చేసిన స్థలం

కల్లూరురూరల్: వాగుల్లో వృథాగా పోతున్న నీటిని పొలాలకు మళ్లించేందుకు జలవనరులశాఖ అధికారులు సర్వే చేసి 12 చెక్‌డ్యామ్‌లు నిర్మించేందుకు డీపీఆర్ (డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్టు) ప్రభుత్వానికి సమర్పించారు. వీటి నిర్మాణాలకు గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం 2023 ఆగస్టులో రూ.45.24కోట్ల నిధులను మంజూరు చేయగా.. వాటి నిర్మాణాలకు అధికారులు టెండర్లు పిలిచి పనులు ఖరారు చేశారు. వీటితో సుమారు 4,790 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది. ఈ డ్యామ్‌ల వల్ల సుమారు 0.5 టీఎంసీల నీటిని వినియోగించుకునేందుకు ప్రణాళికలు రూపొందించారు.

భూముల్లో పసిడి పంటలు..

కల్లూరు మండలాల్లో చెక్ డ్యామ్‌ల నిర్మాణం వల్ల నీటి వసతికి నోచుకోని భూముల్లో పసిడి పంటలు పండుతాయి.

- కల్లూరు మండలంలో పేరువంచ చెక్‌డ్యామ్ నిర్మాణానికి రూ. 1.86 కోట్లు మంజూరు కాగా.. యజ్ఞనారాయణపురం వాగుకు రూ.4కోట్లు, తాళ్లూరు వెంకటాపురం వాగుకు రూ.2 కోట్ల నిధులు మంజూరైనాయి. వీటి పరిధిలోని సుమారు 850 ఎకరాల్లో ఆయకట్టు రైతులకు సాగునీరు అందిచేందుకు ఏర్పాటు చేశారు.
- తల్లాడ మండలంలోని కుర్నవల్లిలోని వాగుపై రెండు చెక్‌డ్యాంలు, పినపాక, కలకోడిమా, రంగం బంజర, మిట్టపల్లి, అంజనాపురం వాగులపై చెక్ డ్యామ్‌ల నిర్మాణాలకు గాను రూ. 26.18 కోట్లు మంజూరైనాయి. ఈ డ్యామ్‌ల కింద సుమారు 2,450 ఎకరాలకు సాగునీరు అందించేందుకు పక్కా ప్రణాళికలు రూపొందించారు.
- మధిర నియోజకవర్గంలోని బోనకల్లు, ఎర్రుపాలెం మండలాల్లో వాగులపై రూ.11.2 కోట్ల వ్యయంతో రెండు చెక్ డ్యామ్‌ల నిర్మాణానికి నిధులు మంజూరైనాయి. వీటి ఆయకట్టు కింద సుమారు 1,490 ఎకరాలకు సాగునీరు అందనుంది.

ప్రభుత్వం మారింది.. పట్టింపు కరువైంది..

గత ప్రభుత్వ హయాంలో మంజూరైన రూ.45.24 కోట్ల వ్యయంతో చేపట్టాల్సిన చెక్‌డ్యామ్‌లను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వీటి గురించి పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. సర్వే నిర్వహించి టెండర్లు పిలిచి నిధులు మంజూరైన తర్వాత కూడా పనులు ఆగడంతో రైతులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ఏ ప్రభుత్వమైనా.. రైతుల ప్రయోజనం కోసం మంజూరైన చెక్ డ్యామ్‌లను కాగితాలకే పరిమితం చేయటం పట్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

4,790 ఎకరాల ఆయకట్టుకు శాపం..

ప్రభుత్వ నిర్లక్ష్యంగా వల్ల 4,790 ఎకరాల ఆయకట్టుకు నీరు అందని పరిస్థితి ఏర్పడింది. మంజూరైన టెండర్లు ఖరారు చేసిన 12 చెక్‌డ్యామ్‌లు నిర్మించకపోవడం వల్ల మంజూరైన కోట్ల రూపాయలు మురిగిపోయే ప్రమాదం ఏర్పడింది. అదే విధంగా వాగులపై చెక్ డ్యామ్‌లు నిర్మించినట్లయితే భూములకు సాగునీటితో పాటు ఆ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరిగేవి. తద్వారా బావులు, బోర్లలో నీరు పుష్కలంగా లభించేది. ఇంత మంచి అవకాశాన్ని ప్రభుత్వం ఎందుకు నిలిపివేసిందో అర్థం కావటం లేదని రైతులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా మంజూరైన చెక్‌డ్యామ్‌ల పనులు ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

మేలు జరుగుతుంది..



నీటి సౌకర్యం లేని భూములకు చెక్‌డ్యామ్‌లతో ఎంతో మేలు జరుగుతుంది. మంజూరైన డ్యామ్‌లను నిర్మించకపోవడంతో తాము ఎంతగానో నష్టపోతున్నాం. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి పూనుకోని చిన్న, సన్నకారు రైతులను ఆదుకోవాలి.

– పువ్వాల వెంకటేశ్వరరావు, రైతు, వైఎస్‌పురం

చెక్‌డ్యామ్‌లు నిర్మించండి..



వాగుల్లో వృథాగా పోతున్న నీటిని నిలిపివేసి పంట భూములకు సరఫరా చేయాలనే మంచి ఉద్దేశ్యంతో మంజూరు చేసిన చెక్ డ్యామ్‌లను నిర్మించాలి. వీటి నిర్మాణం కారణంగా సాగునీరు అందని భూములకు కూడా నీరు సరఫరా జరిగి పంటలు పండే అవకాశం ఉంటుంది.

– సూర్యనారాయణ, రైతు, యజ్ఞనారాయణపురం

తాగునీటి పంపిణీపై శిక్షణ




సిబ్బందికి శిక్షణ ఇస్తున్న అధికారులు

మధిర: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లోని రైతువేదికలో ఎంపీడీఓ అధ్యక్షతన మధిర మండలంలోని 27 గ్రామపంచాయతీలు, ఎర్రుపాలెం మండలంలోని 31 గ్రామ పంచాయతీలకు చెందిన గ్రామ తాగునీటి సహాయకులు, సిబ్బందికి శనివారం మిషన్ భగీరథ అధికారులు అనుభవజ్ఞులైన శిక్షకులతో శిక్షణ ఇప్పించారు. ఈ శిక్షణ ఈనెల 8 వరకు కొనసాగుతుంది. ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ కొనసాగనుంది. ఈ శిక్షణలో పైపులైన్ మరమ్మతులు ఎలా చేయాలి, చేతిపంపు మరమ్మతుతోపాటు గ్రామపంచాయతీ మంచినీటి బోర్ మోటార్లపై, మంచినీటి ల్యాబ్ పరీక్షలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ డీఈఈ వై.శ్రీనివాస్, ఏఈఈ మురళీధర్, క్యూసీ ఏఈ రామలింగేశ్వరరావు, కన్సల్టెంట్ రమ పాల్గొన్నారు.

సత్తుపల్లిలో..

సత్తుపల్లిటౌన్: తాగునీటి సరఫరా సహాయకులకు సత్తుపల్లిలోని మిషన్ భగీరథ కార్యాలయంలో పైపులైన్ లీకేజీలకు చేపట్టాల్సిన మరమ్మతులపై శనివారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పైప్‌లైన్ లీకేజీ ఉన్నప్పుడు భారీ గోతులు తీయకుండా లీకేజీ అయిన ప్రాంతాన్ని గుర్తించి సరిపడా గోతిని తీసి మరమ్మతులు చేపట్టాలని అధికారులు సూచించారు. సమావేశంలో మిషన్ భగీరథ డీఈఈ కె.జయలక్ష్మి, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



కళాశాలకు బీరువాలు, సౌండ్ సిస్టం, ఫర్నీచర్‌ను అందజేస్తున్న వీవీసీ ట్రస్ట్ ప్రతినిధులు

చింతకాని: విద్యార్థులు కష్టపడి చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వీవీసీ ట్రస్ట్ సీఈఓ వెంకన్న పేర్కొన్నారు. శనివారం మండలంలోని నాగులవంచ జూనియర్ కళాశాలకు వీవీసీ, వీవీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ అందజేసిన రూ.75 వేల విలువ చేసే బీరువాలు, సౌండ్ సిస్టం, ఫర్నీచర్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీవీసీ, వీవీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, కళాశాలలో తాగునీటి సౌకర్యాన్ని కల్పించటంతో పాటు ప్రతి ఏడాది కళాశాల టాపర్‌కు గోల్డ్ మెడల్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దాత వీవీసీ ట్రస్ట్ చైర్మన్‌ను కళాశాల ప్రిన్సిపాల్ అభినందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ జీఎం మురళీకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ బాబు, ఎన్‌ఎస్‌ఎస్ పీఓ కృష్ణార్జునరావు, గ్రామపెద్దలు ఆలస్యం బస్వయ్య, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సన్మానం..

కల్లూరు: మహిళల హక్కులు, సమాచార చట్టంపై అవగాహన కార్యక్రమాలతో ప్రజలను చైతన్యవంతులను చేస్తున్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎనుమల రుక్మిణి యాదవ్‌ను శనివారం హైదరాబాద్‌లో సన్మానించారు. మనం ఫౌండేషన్ ఆధ్వర్యాన జరిగిన కార్యక్రమంలో సినీ నటుడు నరేష్ ఆమెను సన్మానించగా ఫౌండేషన్ బాధ్యులు దాసు, చిన్నయేసు, కృష్ణవేణి, రెడ్డప్ప, చక్రవర్తి, అపర్ణ, అక్షయ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

వైరా: వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న భవితకు హంగర్ రిలీఫ్ కమిటీ సభ్యుడు చింతోజు నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. డిస్ట్రిక్ ఫాస్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, చింతలపూడి వెంకటేశ్వరరావు, రమేష్, రాంగోపాల్, విశ్వేశ్వరరావు, శ్రీధర్, శ్రీనివాసరావు, హనుమాయమ్మ, కాపా గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

'మాదిగలను మోసం చేస్తున్న కాంగ్రెస్'



తల్లాడ: మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

బోనకల్/తల్లాడ: సుప్రీం కోర్టు తీర్పుకు విరుద్ధంగా డీఎస్సీ నియామకాలను చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలను మోసం చేస్తుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్ మాదిగ విమర్శించారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అదే విధంగా తల్లాడలో స్థానిక వాలీబాల్‌కోర్టు వద్ద.. దారెల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన ఎమ్మార్పీఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు ఏపూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం తల్లాడలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 9న జిల్లా కేంద్రంగా డీఎస్సీ నియామకాలకు నిరసనగా ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. మా ముప్పై ఏళ్ల పోరాటాలకు తూట్లు పొడిచారన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు కొలికపోగు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు అశోక్, వెంకటేశ్వర్లు, వీరయ్య, బాబు, నాగరాజు, సీతారాములు, చిలకా నాగరాజు,కోటా హనుమంతరావు, ప్రకాశ్ మాదిగ, గద్దల రవి తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యంతో చదవండి..



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

సత్తుపల్లిటౌన్: విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత లక్ష్యాన్ని సాధించాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. శనివారం స్థానిక కిరణామర్చెంట్స్ కల్యాణమండపంలో నిర్వహించిన శ్రీనారాయణ కళాశాల విద్యార్థుల స్వాగత వేడుకలల్లో ఎమ్మెల్యే పాల్గొని.. నీట్, మెయిన్స్ ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు. అనంతరం కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఎస్‌సీహెచ్ రామకృష్ణమాచార్యులు, వనమారెడ్డి మధుసూదన్‌రెడ్డి, నాగేశ్వరరావు, ఒగ్గు భగవాన్‌రెడ్డి, మురళీ, రాజ, కృష్ణ, కృష్ణారెడ్డి, నవకుమార్, శ్రీను, నాగరాజు, మోహన్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికులకు అండగా సీఐటీయూ

కొణిజర్ల: సీఐటీయూ పోరాట ఫలితంగా కొణిజర్ల మండలం లాలాపురం సమీపంలోని ర్యాన్ కేర్ సిమెంట్ బ్రిక్స్ ఫ్యాక్టరీ యాజమాన్యం కూలీలకు వేతనాలు ఇవ్వడానికి ముందుకు వచ్చిందని సీఐటీయూ వైరాపట్టణ కన్వీనర్ అనుమోలు రామారావు అన్నారు. గత నాలుగు రోజులుగా కార్మికులు నిరసన చేపడుతున్నందున.. సీఐటీయూ నాయకులు ఫ్యాక్టరీ యాజ మాన్యంతో చర్చలు జరిపారు. దీంతో యాజ మాన్యం రెండు నెలల వేతనాలు చెల్లిస్తామనడంతో కార్మికులు శనివారం ఆందోళన విరమించారు. మిగిలిన రెండు నెలల వేతనాలు కూడా యాజమాన్యం త్వరిగాచెల్లించాలని లేని పక్షంలో మరో మారు ఉద్యమానికి తెర తీస్తామన్నారు. కార్యక్రమంలో కృష్ణ, ఉపేందర్, నరసింహారావు, సతీష్, గోపాలకృష్ణ, కిరణ్, బిచ్చ, గోపమ్మ, పుష్పమ్మ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

దుర్గాభవాని మాలధారణ భక్తులకు అన్నదానం



అన్నదాతలను ఆశీర్వదిస్తున్న భవాని మాలధారులు

సత్తుపల్లిరూరల్: మండలంలోని బుగ్గపాడు గ్రామంలో శనివారం శ్రీదుర్గాభవాని మాలధారణ భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా భవానిమాలధారణ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు యార్లగడ్డ దయానంద్, యార్లగడ్డ సత్యవతి(గురుమాత), జైభవాని భక్తబృందం సభ్యులు పాల్గొన్నారు.



సత్తుపల్లిటౌన్: జ్ఞానసరస్వతీదేవి ఆలయంలో..



కల్లూరురూరల్: ఎన్నెస్పీ క్రాస్‌రోడ్‌లో..



సత్తుపల్లిరూరల్: శాకాంబరీదేవిగా అమ్మవారు

అన్నపూర్ణాదేవిగా అమ్మవారు

మండలంలోని అన్ని గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. మూడో రోజు అమ్మవారు అన్నపూర్ణాదేవి, శాఖాంబరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దంపతులు పీటలపై కూర్చొని పూజలు నిర్వహించారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. పలుచోట్ల అన్నదానాలు నిర్వహించారు. వేద పండితులు అమ్మవారి అవతారం గురించి భక్తులకు వివరించారు.

– సాక్షి నెట్‌వర్క్



వైరారూరల్: అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు




బోనకల్‌లో..



కొణిజర్ల: బీసీకాలనీలో..



ఎర్రుపాలెం: బనిగండ్లపాడులో..



తల్లాడ: వెంగన్నపేటలో..



చింతకాని: నాగులవంచ గ్రామంలో..

బొడ్రాయి ప్రతిష్ఠ వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్, భక్తులు

కారేపల్లి: మండలంలోని లావుడ్యాతండాలో శనివారం బొడ్రాయి, ముత్యాలమ్మతల్లి విగ్రహాల ప్రతిష్ఠ వేడుకలను గ్రామస్తులు నిర్వహించారు. ఈ వేడుకకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ ఆధ్వర్యాన నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బానోత్ రాందాస్, బల్లా రమేష్, సపావట్ నాగులు, బావ్‌సింగ్, దరావత్ వినోద్‌నాయక్, రామచందర్, ఈర్య, గోపాల్, హచ్చు, వాంకుడోత్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ..

కారేపల్లి మండలంలోని గుట్టకిందగుంపు,కొత్తూరు తండా, అల్యాతండా, భాగ్యనగర్‌తండా, అప్పాయిగూడెం, సీతారాంపురంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన, రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధిత కుటుంబాలను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ శనివారం పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు పగాడాల మంజుల, సొసైటీ డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, చంద్రప్రకాశ్, నాయకులు పాల్గొన్నారు.

ఖబరస్తాన్‌కు పార్కు స్థలం కేటాయిస్తే ఊరుకోం..



మాట్లాడుతున్న రామలింగేశ్వరరావు

సత్తుపల్లి: సత్తుపల్లి అర్బన్‌పార్కులో ఖబరస్తాన్‌కు ప్రభుత్వ స్థలాన్ని కేటాయిస్తామంటే చూస్తూ ఊరుకోమని బీజేపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు హెచ్చరించారు. శనివారం స్థానిక నియోజకవర్గ బీజేపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముస్లీంల మెప్పుకోసం ఎమ్మెల్యే రాగమయి.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆధీనంలో ఉన్న స్థలాన్ని ఖబరాస్తాన్‌కు కేటాయించాలని కలెక్టర్‌ను కోరటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అంత ప్రేమ ముస్లీంలపై ఉంటే తమ సొంత స్థలాన్ని ఖబరస్తాన్‌కు కేటాయిస్తే తమకు అభ్యంతరం లేదన్నారు. ప్రజలకు ఆహ్లాదం కోసం ఉపయోగపడే అర్బన్‌పార్కు స్థలాన్ని కేటాయించాలని చూస్తే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురౌతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, రహ్మతుల్లా, సుదర్శన్ మిశ్రా, శేషగిరిరావు, కార్తీక్, శివ, గణేష్, రుద్ర పాల్గొన్నారు.

కొనసాగుతున్న బతుకమ్మ వేడుకలు

మండలంలోని వాడవాడల బతుకమ్మ సంబురాలను శనివారం ఘనంగా నిర్వహించారు. తీరొక్క పువ్వులతో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ.. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తామన్నారు. అనంతరం గ్రామ సమీపంలో ఉన్నటువంటి వాగుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



వైరా: బతుకమ్మ వేడుకల్లో మాజీ జెడ్పీటీసీ బొర్రా ఉమాదేవి, తదితరులు



తల్లాడ: బిల్లుపాడులో..



ఏన్కూరు: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..



బోనకల్: మండల పరిషత్ కార్యాలయం ఎదుట..